తూర్పు గోదావరి



వార్త

గురువారం 24 జనవరి, 2019 8 పేజీలు

## 27న జేఎన్‌టీయూకే ఎకోశాక్ పూర్వవిద్యార్థుల సమ్మేళనం

కాకినాడ సిటీ, జనవరి 23, ప్రభాతవార్త:

జేఎన్‌టీయూకే ప్రాంగణంలో ఇంజనీరింగ్ కాలేజి ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27న పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు ఎకోశాక్ జనరల్ సెక్రటరీ, యూసిఈకె ప్రిన్సిపాల్ పి.సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వర్శిటీ పూర్వవిద్యార్థి, ఉపకులపతి ఎం.రామలింగరాజు హాజరవుతారని, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, కుటుంబీకులతో కలిసి ఆదివారం అలుమ్ని ఆడిటోరియంలో నిర్వహించే కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహిస్తారని తెలిపారు.